# మానవునియందున్న అంతర్గతమైన దివ్యశక్తిని మేల్కొల్పటమే ప్రార్థన

పాపభయంబు పోయె పరిపాటయిపోయెను దుర్గుణంబిలన్
శ్రీపతి భక్తి పోయె వివరించగరాని దురంత కృత్యముల్
దాపురమయ్యె లోకమున, తాపసలోకశరణ్యుడౌ యా
శ్రీపతి నామచింతనయె చేకూరజేయు సుఖమ్ము మానవా!
భక్తియేవ పరమార్థదాయిని భక్తియేవ భవరోగనాశిని
భక్తియేవ పరవేదన ప్రదా భక్తియేవ పరమోక్షకారిణి.

ప్రేమస్వరూపులారా!

పరమార్థ మార్గమునకు భగవంతునియందు భక్తియే ప్రధానమైన రాజమార్గము. జననమరణాది రోగములు మరియు ప్రాకృతమైన జీవిత చింతనలను నివారణ గావించే దివ్యఔషధమే భగవద్భక్తి. భక్తికి మించిన మార్గము, పరతత్త్వమును బోధించే మార్గము ఈ జగత్తునందు కానరాదు.

**సర్వత్ర ఉండినది దైవమే అన్న భావమును పెంచుకున్న మానవునకు ఎట్టి బాధలు ఉండవు**

ప్రాచీనకాలమునుండి భారతీయ సంస్కృతియందు ఉపనిషత్తులే ప్రధానమైన వేదాంతముగా ప్రబోధించి ప్రచారము సల్పిన దివ్యమైన, భవ్యమైన, నవ్యమైన దేశము, ఈ భారతదేశము. ఉపనిషత్తులందు బోధింపబడిన 'ఈశావాస్యమిదం సర్వం' అనే ఒక్క మంత్రము హృదయమందు పరిపూర్ణ విశ్వాసముతో నిల్పుకున్నప్పుడు భారతదేశమునకు ఎట్టి బాధలు సంభవించవు. సర్వత్రా ఉండినది దైవమే అనే విశ్వాసమును పెంచుకున్న మానవునకు ఎట్టి బాధలు చెంతచేరవు. ఉపనిషత్తులు బోధించిన 'తత్ త్వం అసి' అనగా

srisathyasaivachanamrutam

అది నేనే అయి ఉన్నాను అనే సత్యము భక్తుని హృదయమునందు పాతుకొనిపోవాలి. 'అహం బ్రహ్మాస్మి', నేనే బ్రహ్మనై ఉన్నాను అనే నిత్యసత్యమైన పలుకు మానవుని హృదయములో చిరస్థాయిగా నిల్చిపోవాలి. 'సర్వం ఖల్విదం బ్రహ్మ' ఎక్కడ చూచినా బ్రహ్మయేనన్న భావమే బృహత్ భావమే ఈ జగత్తునందు ఆవరించినది. 'అయమాత్మబ్రహ్మ' ఇదియే తురీయాస్థితి. దీనినే ఓంకార శబ్దముతో పోల్చారు. ఈ ఓంకారమునకు ఒక spelling ఉంటున్నది. 'గాడ్' అనే పదమునకు ఏవిధంగా స్పెల్లింగు ఉంటున్నాదో ఈ 'ఓం' కూడా అదే విధముగా కొన్ని అక్షరములతో చేరిన పదముగా ఉంటున్నాది. 'అ, ఉ, మ్' ఈ మూడు అక్షరముల చేరికయే 'ఓం'. దీనినే మహామంత్రముగా ఆనాటి మహర్షులు జగత్తునకు ప్రబోధిస్తూ వచ్చారు. 'అ'-లక్ష్మణుడు, 'ఉ'-భరతుడు, 'మ'-శత్రుఘ్నుడు ఈ మూడింటి ఏకత్వమైన 'ఓం'-రాముడు. ఈ మూడింటి ఏకత్వముతో కూడినదే ఆత్మారామమ్. ఇదియే 'రమయతి ఇతి రామః'. ఆత్మతత్త్వమే రమింపబడేది. ఈ రామ శబ్దమును సంఖ్యాశాస్త్రప్రకారము మనము చక్కగా విచారణ చేసినప్పుడు అందులో ఎంత అంతరార్థముందో తెలుస్తుంది. నామం అనగా ఏమి? 'న, అ, మ'= నామ నా=ం. సంఖ్యాశాస్త్రములో అ=2, మ=5 0+2+5=7. సప్తస్వరములలో రామనామ తత్త్వము ఇమిడి యున్నది. నామము సప్తస్వరములను బోధిస్తున్నాది. సప్తసముద్రములను తెలియజేస్తున్నాది. సప్తఋషులను సూచిస్తున్నాది. సప్తాహం అని ఏడు దినములు నామ సప్తాహం చేస్తున్నారు. దీనికి కారణం ఏమిటి? నామము, సప్తాహముచేత సప్తఋషుల భావముచేత, సప్తవర్ణములచేతనే సప్త ధ్వనులచేత ఈ జగత్తు నిండి ఉంటున్నది. దీనినే సరిగమపదని-ఏడు. ఈ ఏడు అక్షరములందే సర్వభావములు ఇమిడి ఉంటున్నవి. దీనినే సప్తస్వరములని పిలుపిస్తూ వచ్చారు.

**శబ్దబ్రహ్మమయి చరాచరమయి జ్యోతిర్మయి**
**వాఙ్మయి నిత్యానందమయి పరాత్పరమయి**

సప్తస్వరములతో కూడినది పరాత్పరమయి. రా+మ రా-2, మ-5 రెండూ చేరితే 7 నెంబరు. దీనినే రామనామసప్తాహము జరుపుతున్నామని చెపుతుంటారు. ఏడు అనే సంఖ్య

భగవత్స్వరూపముతోకూడిన సప్తస్వరములే!

**దివ్యప్రేమతత్త్వమును అభివృద్ధిపరచుకునే నిమిత్తము ప్రార్థన అత్యవసరము**

నామం ఎందుకోసం మనము ఉచ్చరించాలి? ఎందుకు మనం ప్రార్థన చేయాలి? ఈ విశాల ప్రపంచమును సృష్టించి అనంతమైన జగత్తునందు అనేక జీవరాసులను సృష్టించి ఈ జీవరాసులకు వినియోగ పదార్థములను సృష్టించి తినుటకు తిండి, పీల్చుకొనుటకు గాలి, త్రాగుటకు నీరు ఇలా సర్వ విధములైన పదార్థములను సమకూర్చిన భగవంతునకు కొంత కృతజ్ఞత చెప్పనక్కరలేదా? నీ కర్చీఫ్ క్రిందపడితే ఎత్తి ఎవరైనా నీ చేతికిస్తే 'థేంక్సు' అ ం ట ా వ ు . అటువంటప్పుడు మానవునకు సమస్త పదార్థములను సమకూర్చిన భగవంతునకు థేంక్సు చెప్పనక్కరలేదా? ఆ కృతజ్ఞతయే ప్రార్థన. ప్రార్థన అనగా ఏమిటి? మానవునియందు అంతర్భూతమై, అగోచరమై, అప్రమాణమై, అతీతమై ఉండిన దివ్యశక్తిని మేల్కొల్పటమే ప్రార్థన. దీనినే ఉపనిషత్తులు 'ఉత్తిష్టత, జాగ్రత, ప్రాప్యవరాన్నిబోధత' అని వర్ణించాయి. 'లెమ్ము! లెమ్ము! అజ్ఞాననిద్రనుండి మేల్కొనుము!' అని హెచ్చరిస్తున్నాయి. నీవు ఆనందపిపాసివి. నీ జీవితమంతా ఆనందమయమే! ఎక్కడ చూచినా ఆనందమే! నీ జీవితమే ఆనందమయమై ఉండగా ఇంక ఆనందమును వెతికేది ఎక్కడ? మానవుడు ఈనాడు తన స్వస్వరూపమును విస్మరించాడు. ఆనందమునిమిత్తమై బహిర్ప్రపంచమందు ప్రాకులాడుతున్నాడు. అన్వేషణ సల్పుతున్నాడు. ఇదియే అజ్ఞానము. తనకు కావలసిన ఆనందము తనయందే ఉంటున్నది. భగవంతుని పరిపూర్ణముగా ప్రేమించి భగవంతుని పరిపూర్ణతత్త్వమును అనుభవించటమే ప్రేమ! అదే భక్తి! అట్టి ప్రేమతత్త్వాన్ని అభివృద్ధి పరచుకొనే నిమిత్తమై ప్రార్థన అత్యవసరము. ఈ ప్రార్థన పెదవులనుండి ఉద్భవించిన ప్రయోజనములేదు. హృదయమునుండి ఆవిర్భవించాలి. రావణుడు అనేక తపస్సులాచరించాడు. నిరంతరము పంచాక్షరీ మంత్రము, 'ఓం నమశ్శివాయ' అనే మంత్రాన్ని ఉచ్చరించేవాడు. కానీ తన రాక్షసగుణము మారలేదు. కారణం ఏమిటి? ఉచ్చరించే నామము హృదయములోనుండి రావటంలేదు. భగవదర్పితము

srisathyasaivachanamrutam

కావించటంలేదు. ఇంక భగవత్ప్రేమను ఏరీతిగా అందుకోగలడు? ఏదైనా ఒక దానిని మనం అందించినప్పుడే ఇంకోదాన్ని అందుకోటానికి అర్హులవుతాము. ఒక షాపుకి వెళ్లి పదిరూపాయలు ఆ షాపుకీపరుకి ఇచ్చినప్పుడే ఒక కర్చీఫ్ మనకు ఇస్తాడు. నీవు పదిరూపాయలు అందించనప్పుడు ఆ కర్చీఫ్ నీకందించడు. అదే వైస్‌చాన్సలర్ చెప్పాడు. ఉపనిషత్తులు ఈ విషయాన్ని ఎంత సులభంగా ప్రబోధిస్తూ వచ్చాయి!

**దేహమే పత్రము, హృదయమే పుష్పము, మనస్సే ఫలము మరియు ఆనందబాష్పములే తోయములు**

ఈ ప్రపంచమున లేనిది ఏమీ నీవు భగవంతునికి అందించనక్కరలేదు.

**పత్రమో, పుష్పమో, ఫలమో, తోయమో భక్తి కలిగినవానికి**
**వశుడువవుట సత్యమేని నీవు ఈ తులసీదళమునకు తూగుదువుగాక!**

అని రుక్మిణి శ్రీ కృష్ణుని తూచడానికి ఒక తులసీదళము త్రాసులో వేసింది. ఏ మారేడు పత్రో బిల్వపత్రో కాదు. ఎక్కడ మారేడు చెట్టు ఉంటున్నాది, ఎక్కడ బిల్వ చెట్టు ఉంటున్నాదని నీవు వెతకనక్కరలేదు. దేహమే మనకు పత్రము. ఈ పుష్పము ఏమిటి? హృదయపుష్పమే! ఈ పుష్పమును నీవు ఎక్కడా వెతకనక్కరలేదు. ఏ శ్రమకు నీవు గురికానక్కరలేదు. ఫలమో మనోఫలము. ఆ మనోఫలము ఏ రీతిగా ఉండాలి? భగవంతునికి అర్పించే పుష్పము ఏ రీతిగా నీవు అర్పిస్తున్నావు? చిక్కిన పుష్పములంతా భగవంతునికి పూజ చేయటంలేదు. పుష్పమును తీసుకొని ఆ పుష్పముపై వాలిన కామక్రోధలోభమదమత్సరములనే క్రిములను చక్కగా పరిశుద్ధము చేసి, పుష్పమును భగవంతునికి అర్పించాలి. ఎట్టి ఫలములు నీవు భగవంతునికి అర్పించాలి? చెట్టుకు కాసిన కాయలలో ఏదో ఒకటి కోసి ఇవ్వకూడదు. మంచి పరిపక్వస్థితిలో ఉన్న మధురమైన ఫలములుగా ఉండాలి. ఆ ఫలములో మాధుర్యము రావాలి. అదే ప్రేమ. ప్రేమతోకూడిన ఫలము నీవు అందించాలి. ఇక తోయమనగా కుళాయి నీరు, గంగ నీరు, బావి నీరు, నది నీరు కాదు. నీ ఆనందబాష్పమే తోయము. దీనికి నీవు శ్రమపడనక్కరలేదు. అనేకమందిని మీరు చూచి ఉంటారు. అమితమైన ఆనందము వచ్చినప్పుడు కంటిలో నీరు కారుతుంది. అమిత దుఃఖము పొందే సమయంలో కంటిలో

sri sathyasai vahini amrutam

నీరు రాదు. ఆ నీటికే నారములని ఉపనిషత్తు చెబుతూ వచ్చింది. నారములు+నయనము=నారాయణము. నారములనే జలమును నయనములతో నారాయణునకు అర్పితము చేయాలి. మామూలుగా మీకు కన్నులనీరు రాకూడదు. ఎప్పుడు రావాలి? నారాయణునకు అర్పితము చేసినప్పుడు కన్నీరు రావాలి.

**భావ రాగ తాళ సమ్మిళితమే భారతం**

మానవత్వములో దివ్యమైన ప్రపంచము ఇమిడి ఉంటున్నది. అదే 'అహం బ్రహ్మాస్మి', 'తత్త్వమసి', 'ప్రజ్ఞానం బ్రహ్మ', 'అయమాత్మ బ్రహ్మ' అదే తురీయావస్థ. అనగా 'I am Atma, I am Brahma'. ఇలాంటి భావమును మనము నిరంతరం స్మరించినప్పుడే 'బ్రహ్మవిత్ బ్రహ్మైవభవతి' తానే బ్రహ్మగా మారిపోతాడు. దేహము కేవలము క్షేత్రము. అయితే, క్షేత్రజ్ఞుడు లోపలనున్నాడు. గుడిలేక దేవుడులేడు. కరెంటులేని వైరు, నీరులేని పైరు, పంతులులేని బడి, దేవుడులేని గుడి ఏమి ఉపయోగము? మనము ప్రపంచములో మధురమైన భావముతో పరమాత్మకు అర్పితము గావించాలి. ఇదే నిజమైన ప్రార్థన. రాగతాళములతో కూడినది కాదు. 'రామా! రామా!' అని పాడుతుంటే వీడు ముందు రాబోయే పాటకు శృతి చూసుకుంటాడు. రెండు రకములైనవి వుంటున్నాయి, 'కీర్తనం, సంకీర్తనం' అని. కీర్తనలో స్వార్థము మాత్రమే ఉంటుంది. వారి వారి వ్యక్తిగతమైన పేరు ప్రతిష్ఠల నిమిత్తమై, మర్యాదల నిమిత్తమై ఆ కీర్తనలు పాటుతుంటారు. వారికి భావములేమాత్రము అక్కరలేదు. శృతిలయరాగములు చేరుతే చాలు. కాని, సంకీర్తనం అట్లు కాదు అది అందరికి హృదయానందమునందించేది. ఎట్లా? నీవు గొంతును చూచుకోవద్దు. పదిమంది వింటున్నారనే భావము వద్దు. పరిపూర్ణప్రేమతో స్వేచ్ఛగా గానము చేయి. ఆ భగవత్ప్రేమతో నీవు గానము చేసినప్పుడు తమంతటతామే రాగతాళములు సమకూరి సుస్వరముగా ఉంటుంది. మన దేశముయొక్క పరిస్థితియే ఆ విధంగా ఉంటున్నాది. భారతదేశము పేరులోనే ఆవిధంగా శృతిలయరాగములతో కూడి ఉంటున్నది. 'భారత' అన్న పేరులో భా-భావము, ర-రాగము, త-తాళము. 'భావరాగతాళ సమ్మిళితమే భారతం' అన్నారు. భారతీయుల సర్వ కార్యకలాపములు

srisathyasaivachanamrutam

భావరాగతాళములతో కూడి ఉంటాయి. అయితే వీటన్నిటిని హృదయానికి సంబంధము చేయాలి. కేవలం 'రాం, రాం' అని పెదవులతో పలికితే టేపురికార్డరు పలికినట్టు ఉంటుంది. హృదయమునుంచి ఆ భావము కలగాలి. అదే త్రికరణశుద్ధి అన్నారు. Thoughts, words, actions మూడింటిని ఏకత్వము కావాలి. అదే the proper study of mankind is man. అట్టి mankind రావాలి మనలో! అప్పుడే భగవంతుడు కదులుతాడు, కరుగుతాడు.

**అన్ని వస్తువులకు వెలకట్టే మానవునకు ఈనాడు విలువ తగ్గిపోయింది**

భగవత్ప్రేమ పొందే నిమిత్తమై, భగవదనుగ్రహము అందుకొనే నిమిత్తమై మనము ప్రార్థన చేయాలి, అంతేగానీ పదిమంది మెప్పుకోసంకాదు. ఆ విధమైన సూక్ష్మభావాన్ని మనసులో నింపుకోవాలి. లోకములో అనేక సమస్య లుంటున్నాయి. ఎక్కడ చూచినా అశాంతి. ఎక్కడ చూచినా కల్లోలము. ఎక్కడ చూచినా కలహములు. కారణం ఏమిటి? స్వార్థము మితిమీరిపోయింది. కీర్తి, మర్యాదలు విస్మరించారు. మానవత్వమునే మరచిపోయారు. మానవతా విలువలను పూర్తిగా విస్మరించారు. ఈనాడు ప్రతి పదార్థమునకు విలువ ఉన్నది గానీ, మనిషికి విలువలేకపోతున్నాది. నిజానికి, మానవునికి ఉన్నంత విలువ ఎవ్వరికి లేదు. మానవునిగా మనం జీవించాలి. విలువైన రత్నానికి విలువ ఎవరిస్తున్నారు? మనమే విలువ కడుతున్నాము. విలువైన బంగారానికి ఎవరు విలువ కడుతున్నారు? మానవుడే విలువ కడుతున్నాడు. మానవుడే లేక డైమండ్‌కు విలువలేదు. బంగారానికి విలువలేదు. ఇంత విలువ ఇచ్చే మానవునికి ఈనాడు విలువ తగ్గిపోయింది. ఈ సత్యాన్ని విద్యార్థులు చక్కగా గుర్తించి వర్తించాలి. Men are more valuble than all the wealth of the World. బంగారం కాదు విలువైనది, డైమండు కాదు విలువైనది, మనిషి విలువైనవాడు. మనిషి నివసించే పట్టణములో భూమికి గజమునకు ఇన్ని వేల రూపాయలని విలువ ఇస్తున్నారు. అదే అడవికి పోతే పదిరూపాయలిస్తే ఒక ఎకరా ఇస్తారు. కారణం ఏమిటి? అక్కడ మనిషి సంచారము లేదు. మనుషులు లేనిదగ్గర విలువలేకుండా ఉంటున్నాది. మనుషులున్న దగ్గరే విలువ పెరుగుతున్నది. ఈ విలువ దేనివల్ల పెరిగింది? మనిషివల్ల పెరిగింది. ఈ సత్యమును క్షణక్షణము గుర్తుండేలా చూచుకోవాలి. 'నేను

srisathyasaivachanamrutam

విలువైనవాడను, నేను cheap మనిషినికాదు Cheif ను' అని విశ్వసించాలి. 'నేను చాలా గొప్పవాడను' అని దృఢ నమ్మకము కలిగియుండాలి. అదే 'అహంబ్రహ్మాస్మి'. అంత మాత్రమే అయితే అది స్వార్థమైపోతుంది.

**దేహము ద్వారానే దైవమును చూడాలి**

దీనికి తదుపరి వేదాంతము చెప్పింది, 'మమాత్మ సర్వభూతాంతరాత్మ'. నా ఆత్మయే అందరియందు ఉంటున్నది అని భావించాలి. అప్పుడే నిన్ను ఎదుటివాడు గౌరవిస్తాడు. ఇదియే మొట్టమొదట కృష్ణుడు భగవద్గీతలో ప్రబోధించినది. 'మమాత్మ సర్వభూతాంతరాత్మ'. 'నా ఆత్మయే నీవు, నీ ఆత్మయే నేను'. రెండు ఆత్మలు లేనేలేవు. ఒక హాలులో మట్టిపాత్రలు నూరు పెట్టావు. పింగాణి పాత్రలు నూరు పెట్టావు. రాగిపాత్రలు నూరు పెట్టావు. ఇంకా అనేక లోహముల పాత్రలు పెట్టావు. అన్ని పాత్రలలో నీరు నింపి పెట్టావు. కానీ 'ఒక్క సూర్యుండు సమస్త జీవులకు ఒక్కొక్కడై తోచె' అన్నట్లు అన్ని పాత్రలలోపల ఒకే సూర్యుని ప్రతిబింబము కనిపిస్తున్నాది. బంగారు పాత్ర వెల వేరుగా వుండవచ్చు. మట్టిపాత్ర వెల వేరుగా వుండవచ్చు. రాగిపాత్ర వెల వేరుగా వుండవచ్చును. కాని, అన్నింటియందు కనిపించే ప్రతిబింబమునకు ఒకే విలువ. దేహమనే పాత్రలో మనస్సు అనే జలములో ప్రతిబింబిస్తూ ఉన్నాది, ఆత్మతత్త్వము. మైందు కదలినప్పుడు సూర్యుడు కదిలినట్టు కనిపిస్తుంది; కాని సూర్యుడు కదలడు. అతను ఎప్పుడూ కదలడు. కదిలేది మనయొక్క మనస్సే! మనస్సు కదలటంచేత దైవము కదలినట్టుగా కనిపిస్తున్నాది. అనేకమంది అజ్ఞానులు 'నా ఆత్మ చంచలంగా ఉంటున్నాది', అంటారు. ఆత్మకు చంచలత్వమే లేదు. 'నిర్గుణం, నిరంజనం, సనాతనం, నికేతనం, నిత్య, శుద్ధ, బుద్ధ, ముక్త, నిర్మల స్వరూపిణం'. అలాంటి ఆత్మతత్త్వమును చంచలత్వమని చెప్పుకోటం ఎంత అజ్ఞానము! కాదు, కాదు. అది కదలేదికాదు, మారేదికాదు, కరిగేదికాదు, కఠినమైనదికాదు. సర్వం మధురమైనది, రమ్యమైనది, ఆకర్షణీయమైనది, ఆనందమయమైనది, ఆహ్లాదమైనది, అంతా అమృతమయమైనది. అట్టి ఆత్మతత్త్వమును నీవు గుర్తించుకోలేక కేవలము లౌకికము, భౌతికము, ప్రాకృతికము అయిన ఈ పదార్థముల నిమిత్తమై

srisathyasaivachanamrutam

ప్రాకులాడుతున్నావు. దేహాన్ని ఆధారముగా తీసుకోవాలి. దేహముద్వారానే దైవమును చూడాలి. దేహము ఒక రథము. రథముద్వారానే మనం ప్రయాణము చేయాలి. ఈ రథములో నీవు కూర్చొని డ్రైవు చేస్తున్నావు. కానీ, ఆ రథము నీవుకాదు. రథమునకు నీవు డ్రైవరు మాత్రమే! రథము వేరు, డ్రైవరు వేరుగా ఉంటున్నాడు. దేహము రథము. ఈ రథమునే 'నేనని' భావిస్తున్నావు. కాదు, ఈ రథమును తోలే డ్రైవరు ఒకడున్నాడు లోపల. స్టీరింగు, ఏక్సెలేరేటర్ అన్నీ అతని ఆధీనమునందే ఉంటాయి. దేహము రథము, కారు. ఈ కారుకు ధర్మ, అర్థ, కామ, మోక్షములనే నాలుగు పురుషార్థములు టైర్సుగా ఉంటున్నాయి. నాలుగు టైర్సులో గాలి ఉండాలి. ఈ గాలి ఏమిటి? అదే విశ్వాసము. అన్నింటియందు నమ్మకముండాలి. ఇక్కడ మైండు స్టీరింగు. బుద్ధి స్విచ్. కడుపు ఇంజిన్. మనము తినే ఆహారమే దీనికి పెట్రోలు. 'భిక్షాన్నం దేహరక్షార్థం', 'వస్త్రం శీతనివారణం'. టిఫిన్ దీనికి ఆయిల్. ఎక్కడకు ప్రయాణము చేయాలి అంటే అక్కడకు మైండును తిప్పాలి. టైర్సు బయట ఉన్నాయి. తిరిగే టైర్సు మనకు కనిపిస్తున్నాయి. కానీ లోపల తిప్పే స్టీరింగు అతని చేతిలో ఉంటున్నాది. ఎట్లా నీవు పోవాలంటే ఆ వైపు స్టీరింగు తిప్పుతే ఆ టైర్లు అట్లా వెళ్లిపోతాయి. ధర్మార్థకామమోక్షములు జడమైన టైర్సు మాత్రమే! అయితే ఈ టైర్సులో విశ్వాసమనే గాలి ఉండాలి. అప్పుడే టైర్సు సరైన మార్గములో ప్రయాణం చేస్తాయి.

**భగవంతుడులేని స్థానముకాని, తనది కాని నామంకాని జగత్తులో కానరాదు**

విద్యార్థులారా! కారుకదా అని ఎట్లా అంటే అట్లాగా ఏ రోడ్డుపై పడితే ఆ రోడ్డుపై ప్రయాణం చేసేటట్టు చేయకూడదు. ఆ రోడ్డునందు గల హెచ్చుపల్లములు గుర్తించుకొని నీవు ప్రయాణము చేయాలి. సమాజములో ఏ పరిస్థితియందు, ఏ ప్రభావమునందు, ఏ వయస్సునందు, ఏ విధముగా నడచుకోవాలి అనే నిత్యానిత్య విషయమును పరిశీలనచేసి జీవించుటకు ప్రయత్నించాలి. కారున్నది కదా అని ఎట్లా అంటే అట్లా డ్రైవు చేయటానికి వీలులేదు. పెద్దలదగ్గర ఏ విధంగా వినయంగా ఉండాలి? టీచర్సును ఏ విధంగా గౌరవించాలి? తల్లితండ్రులను ఏ విధంగా ప్రేమించాలి? దైవాన్ని ఏ విధంగా ప్రార్థించాలి? మన ఉద్యోగము ఏ విధమైన మార్గములో అభివృద్ధి చేయాలి? కర్తవ్యము ఏ విధముగా

srisathyasaivachanamrutam

నిర్వర్తించాలి?', ఈ విధమైన విచారణతో గుర్తించినప్పుడే ప్రమాదం లేకుండా చక్కగా రాజమార్గములో ప్రవేశిస్తుంది. ఈ జీవిత ప్రయాణానికి తగిన ఆహారము కావాలి, తగిన ఆరోగ్యము ఉండాలి. సరైన శక్తి సామర్థ్యములు పెంచుకోవాలి. దేహము ఎంతో పవిత్రమైనది. భగవంతుని చూపించేది దేహమే. శరీరము ఒక గుడి వంటిది, ఒక రథము వంటిది, ఒక క్షేత్రము వంటిది. 'అందులో ఉండే క్షేత్రజ్ఞుడను నేను' అన్నాడు, కృష్ణుడు. 'దేహో దేవాలయ ప్రోక్తో జీవో దేవ స్సనాతనః' దేహము ఒక పెద్ద దేవాలయము. ఈ దేవాలయమును ఎంత పవిత్రముగా ఉంచుకుంటామో అంత పవిత్రంగా దైవము ఉంటాడు. అయితే ఈ దేహమును దైవమునకు అర్పితము చేయాలి. ఏ కార్యము చేసినా అది దైవకార్యముగా నీవు విశ్వసించాలి. ఎక్కడ నీవు ప్రయాణము చేస్తున్నా దైవమువైపు ప్రయాణం చేస్తున్నాను అనుకోవాలి. కారణం ఏమిటి? 'విశ్వం విష్ణుమయం'. జగత్తంతా భగవంతుని స్వరూపమే! తాను లేని స్థానముకానీ, తనదికాని నామంకాని జగత్తులో కానరాదు. కనుకనే భగవద్గీత 'సర్వతః పాణిపాదం తత్సర్వతోక్షి శిరోముఖమ్ సర్వతః శృతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి' అని వర్ణించింది. అంతా తానే అయిఉన్నాడు.

**జీవుడే దేవుడనే పరమవిశ్వాసమును పెంచుకోవాలి**

ప్రేమస్వరూపులారా! 'నేను జీవుడు, తాను దేవుడు' అనే భావము ఉన్నంతవరకు జీవుడు జీవుడే, దేవుడు దేవుడే! జీవుడే దేవుడు అనే పరమ విశ్వాసాన్ని మనం పెంచుకోవాలి. దేవునకు, జీవునకు భేదము చూపకూడదు. ఈ రెండింటిని వేరు చేయటంచేతనే మనం అశాంతికి గురైపోతున్నాము. ఆ ఏకాత్మ భావమును నీవు విశ్వసించాలి. నీవు చేయవలసిన పనులు నీవు చేసుకో, తప్పులేదు. కాని, వాటిని దైవభావముతో చేసినప్పుడు అక్కడ ఏ దోషములు కలుగవు. 'దైవము నాలోనే ఉన్నాడు', అనుకున్నప్పుడు నీవు ఏ మాత్రము దోషమునకు పాల్పడవుకదా! ఇతరులు నిన్ను ఏమాత్రము హింసించరుకదా! ఇతరులను బాధించవుకదా! కారణం ఏమిటి? దైవం ప్రేమస్వరూపం. ప్రేమ ఎక్కడ ఉంటున్నాదో అక్కడ ఎవరికి హింస కలుగదు. ఆ ప్రేమ లేని హృదయములోనే ద్వేషము ప్రవేశిస్తుంది. ద్వేషము ప్రవేశించినప్పుడే దుర్మార్గమైన క్రియలలో ప్రవేశించేది.

sri sathyasai vahamrutam

## ఏకాత్మభావమును విస్మరించినప్పుడు మానవుడు పశువుగా మారిపోతాడు

విద్యార్థులారా! అందరు ఐకమత్యంగా, అన్యోన్యముగా, ప్రేమభావముతో ఏకాత్మభావముతో ఉండాలి. ఆ యూనిటీ చేరినప్పుడే మన హృదయము ప్యూరిటీగా ఉంటుంది. ఈ యూనిటీ లేనప్పుడు ఆ స్థానములో ఖాళీగా ఉంటుంది. తక్షణమే ఎనిమిటీ వచ్చి ప్రవేశిస్తుంది. ఈ ఎనిమిటీ ప్రవేశించక పూర్వమే డివినిటీలో మనం చేరిపోవాలి. Unity, Purity, Divinty. కానీ దురదృష్టవశాత్తు ఈనాడు no unity, no purity, no Divinty; only community, enemity. ఈ రెండూ మాత్రమే దేశములో అభివృద్ధి అవుతున్నాయి. Enemity ఎంత చెడ్డది చెప్పండి! 'సర్వజీవ నమస్కారం కేశవం ప్రతిగచ్ఛతి' అనే విశ్వాసముతో అందరికి నమస్కారం చేయాలి. కారణం, అందరియందున్న దేవము ఒక్కడే! ఇలాంటి ఏకాత్మభావంచేత మానవుడు దైవత్వమును పొందవచ్చు. ఈ ఏకాత్మభావమును ఏనాడు మనము విస్మరిస్తామో అప్పుడే పశువుగా మారిపోతాం. మనము పశువునుంచి వచ్చాము. తిరిగి మనము వెనుకకు పోకూడదు. ముందుకు పోవాలి. ఈ విధమైన జీవితము గడుపుకొని జగత్తుకు ఆదర్శవంతమైన విద్యార్థులుగా తయారుకావాలి. ఈనాడు లోకములో అనేకమంది ధనమునకు, అధికారమునకు బానిసలౌతున్నారు. అహంకారమునకు బానిసలౌతున్నారు. కీర్తిప్రతిష్ఠలకు బానిసలౌతున్నారు. కానీ మన విద్యార్థులు దీనికికాదు, బానిసలు కావలసింది! ఆదర్శమునకు బానిసలు కావాలి. Ideal Boys. అదే మనము ఈనాడు నేర్చుకోవలసినది. ఎటువంటి ఆదర్శములు పెట్టుకోవాలి? పవిత్రమైన ఆదర్శములు, శక్తివంతమైనవి, పరులకు అనుకూలములు చేసేవి, పరులకు ఆనందము కలిగించేవి, అవే సరియైన అదర్శములు. ఉత్తమమైన ఆదర్శములనందించాలి. ఫలానా విద్యార్థి ఉత్తముడని ఆ ఒక్క పేరు తెచ్చుకుంటే చాలు. తల్లితండ్రులు ఆనందిస్తారు. సమాజము ఆనందిస్తుంది. స్వామికూడా ఆనందిస్తారు. సమాజములో ఒక వ్యక్తి చక్కగా ఉంటే సమాజముకూడా చక్కగా అయిపోతుంది.

## మానవుడు తన దేహములోని ప్రతి అంగమును భగవత్ప్రీత్యర్థమై సద్వినియోగము చెయ్యాలి

విద్యార్థులారా! మీరు ఈ లేతవయస్సునందే నైతిక, ధార్మిక, ఆధ్యాత్మిక శక్తులను మీలో

sri sathyasai vahini amrutam

ప్రవేశపెట్టుకొని ఆదర్శవంతమైన విద్యార్థులుగా తయారుకావాలి. అదే అన్ని పురాణముల సారము. అదే Help ever, hurt never. ఈ రెండింటిని మనం దృష్టియందుంచుకుంటే మనము జగత్తుకు అన్ని సేవలు చేసినవారమవుతాము. కేవలం నీ ఇంటికి మాత్రమే నీవు చేసుకోటంకాదు, జగత్తంతయు దైవస్వరూపకముగా మనం భావించాలి. దైవముయొక్క ప్రేమకు పాత్రులయ్యే విధానము మనము తెలుసుకోవాలి. ప్రార్థన అనగా, 'ఓ దైవమా! నన్ను రక్షించు', ఇది కాదు ప్రార్థన. అఖండమైన భగవత్ప్రేమను అనుభవించాలి, అదే ప్రార్థన. అది ఒక్కటివుంటే ఏ కొరత వుండదు. అదే త్యాగరాజు చెప్పాడు. 'రామా! నీ అనుగ్రహబలము ఒక్కటివుంటే ఈ నవగ్రహములు నన్ను ఏమి చేస్తాయి?' అన్నాడు. ఎందుకోసం కన్నులనిచ్చావని తులసిదాసు బాధపడ్డాడు. 'కన్నులేలరా! రాముని చూడని కన్నులేలరా! కన్నులేలరా! కంటిచూపులేలరా! రాముని చూడని కన్నులేలరా!' అని బాధపడ్డాడు. 'కేవలము నేను అంగహీనుడను', అన్నాడు. చేతులున్నాయి, కాళ్లున్నాయి, కన్నులున్నాయి. ఎందుకు అంగహీనుడంటున్నాడు? అప్పుడు చెప్పాడు తులసిదాసు, 'చేతులున్నాయి కానీ నీ సేవలు చేయలేకపోతున్నాను, కాబట్టి అంగహీనమే! చేతులులేని వాడనే! కన్నులున్నాయి కానీ చూడలేకపోతున్నాను. కాబట్టి నేను గుడ్డివాడనే! చెవులున్నాయి కానీ వేణుగానము వినలేకపోతున్నాను. కాబట్టి నేను అంగహీనుడనే' అన్నాడు. ప్రతీ అంగము భగవత్ప్రీత్యర్థమై భగవంతుని ఆనందము అనుభవించే నిమిత్తమై సద్వినియోగము చేయాలి. అదే మానవత్వములో నుండిన గొప్ప విశిష్టత. సౌజన్యత, సౌశీల్యత ఇందులోనే ఉంటున్నాయి. అందువల్లనే త్యాగరాజు ఎంత ప్రేమతోనో పిలిచాడు 'రారా మా యింటికి రారా రామ', అని

**రార మా ఇంటిదాక రార మా ఇంటిదాక**
**రఘువీర సుకుమార నే మ్రొక్కెద ॥రార॥**
**రారా దశరథకుమారా నన్నేలుకోరా నే తాళలేరా॥రార॥**

ఒకవైపున నిన్ను విడచి నేను ఉండలేనని అంటున్నాడు. ఒకవైపున రారా అని పాత స్నేహితుడు మాదిరి సంభాషణ చేస్తున్నాడు.

sri sathyasai vahanamrutam

## దైవమును మరచినప్పుడు హీరోకూడా జీరో అయిపోతాడు

ఆధ్యాత్మికమార్గములో ఏకవచనము తప్ప బహువచనము లేదు. నేను+నేను=మేము. వారు+వారు=వారు. ఏకవచనమే! 'రారా! మా ఇంటిదాకా!' భగవంతుని ఏకవచనముతోనే పిలుస్తున్నాడు. కారణం ఏమిటి? పాత స్నేహితులనే 'రారా, పోరా' అంటాము. కొత్తవారిని 'రండి, దయచేయండి', అని నూతనమైన పదాలుపయోగపెడుతుంటాము. ఈ నూతన పదములు ఉపయోగపెడితే నీవు కొత్తవాడే, వాడు కొత్తవాడే! పాతవారిలా ఫ్రీగా ఉండాలి. అదే the end of wisdom is freedom, the end of culture is perfection, the end of knowledge is love, the end of education is character. అదే నిజమైన friendship. భగవంతుని స్వంతవానిగా నీవు అనుభవించాలి. భగవంతుడు పాతవాడుకాదు. నీవు పాతవాడవుకాదు. రెండు లేనేలేవు, ఒక్కడే! 'ఏకం సత్ విప్రాః బహుధా వదంతి'. Maths లో 1 ఎక్కువా, 9 ఎక్కువా. ఏ నంబరు పెద్దదని పిల్లలను అడిగితే చదువు రానివాడుకూడా 9 పెద్దదంటారు. కాదు కాదు, ఒకటే పెద్దది. 1+1+1+.....=9 అయినది. 1 లేక 9 లేదు. 1 Hero, World is zero, hero becomes zero if he forgets GOD. దైవమును మరచినప్పుడు హీరోకూడా జీరో అయిపోతాడు. మనము ఎప్పుడు హీరోగా తయారుకావాలి. ప్రేమచేత హీరో తత్త్వమును అనుభవించటానికి ప్రయత్నించాలి.

**(తేదీ 17-08-1996న కుల్వంత్ హాలులో భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam